




T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష


తెలుగు సంచలన దిన పత్రిక



పబ్లిష్ : తెలంగాణ | శనివారం 21 -06-2025 | సంపుటి : 01 సంచిక :192 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla

ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి

## బనకచర్లపై ఎపి సిఎంతో

# చర్చలకు సిద్ధం

**ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు**

- జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
- ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
- ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
- 23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
- బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు

మిగతాది 2 లో...

న్యూఢిల్లీ,జూన్20(ఆకాంక్ష ):
బనకచర్ల అంశం గురించి కూర్చొని మాట్లాడుకుంటే వివాదం ఉండదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎపి సిఎం చంద్రబాబుతో కలసి మాట్లాడేందుకు తనకు అభ్యంతరం లేదన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బనకచర్ల-గోదావరి ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. 23న కేబినేట్ భేటీలో దీనిపై చర్చిస్తామని అన్నారు. ఎపి సిఎంను తామే ఆహ్వానిస్తామని కూడా

## కెసిఆర్‌ను విలన్ చేయే యత్నంలో హరీష్

### నీళ్లతో రాజకీయం చేసిన పార్టీ బిఆర్ఎస్

### జగన్‌తో కుమ్మక్కయి కృష్ణ జలాలకు తిలోదకాలు

### భువనగిరి ఎంపి చామల కిరణ కుమార్

హైదరాబాద్,జూన్20(ఆకాంక్ష ):
బీఆర్ఎస్ నేత హరీష్ రావు వాళ్ల మామ.. మాజీ సీఎం కేసీఆర్‌ను విలన్ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆరోపించారు. నీళ్ళు అనే పదంతో బీఆర్ఎస్ రాజకీయం చేసిందని, బీఆర్ఎస్ నేతలు బేసిక్ నాలెడ్జ్‌తో ప్రాజెక్టులు కడితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం కూలిన తర్వాత తెలంగాణ ప్రజలకు నీళ్ల సంగతి పూర్తిగా అర్థమైందని, 2016 సీడబ్ల్యూసీ మీటింగ్‌లో కేసీఆర్ ఏం మాట్లాడారో చెప్పాలన్నారు. కేసీఆర్‌కు ఉన్న అపరజ్ఞానం వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డితో నాలుగు సార్లు



మంతనాలు జరిపి తెలంగాణ నీళ్లకు అన్యాయం చేసింది కేసీఆర్ అని, హరీష్ రావు వైఖరి వల్లే ఏపీ నేతలు బనకచర్లకు నీళ్ళు తరలించుకుందామనే

మిగతాది 2 లో...

## అంధ విద్యార్థుల గీతాలాపన

### భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము



మిగతాది 2 లో...

డెహ్రాడూన్,జూన్20(ఆకాంక్ష ):
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు

## ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది

- ఏడాది పాలనలో ఎంతో మార్పు కనిపిస్తోంది
- రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులకు ప్రారంభం
- జగన్నాధుడి కోసం ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా
- ఒడిశా పర్యటనలో ప్రధాని మోడీ

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే

- ఇంకా విడుదల కాని రూ. 1,161 కోట్లు బోనస్ మొత్తం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,జూన్ 20(ఆకాంక్ష ):
సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు

మిగతాది 2 లో...

## పోలవరంతో భద్రాచలం మునక:రాముడు తెలంగాణలో భూములు ఎపిలో

- ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి
- తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

హైదరాబాద్,జూన్20(ఆకాంక్ష ):
పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త



మిగతాది 2 లో...

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,జూన్ 20(ఆకాంక్ష ):
మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు



వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే

మిగతాది 2 లో...

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం

### సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు

### ప్రత్యేకంగా 917 జీవో విడుదల

హైదరాబాద్,జూన్ 20(ఆకాంక్ష ):
బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయటపడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడంతోపాటు వారు



మిగతాది 2 లో...

## కెసిఆర్‌ను విలన్ చేయే యత్నంలో హరీష్

ఆలోచన చేశారని చామల కిరణ్ అన్నారు. గోదావరి జలాలపై గొంతు చించుకునే బీఆర్ఎస్ నేతలు.. కృష్ణా జలాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. హరీష్ రావుకు కంటెంట్ కంటే ఎక్కువ ఆవేశమే ఉందని, బీఆర్ఎస్ నేతలు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డిని చూడలేక పోతున్నారని అన్నారు. నదీ జలాలు ఎవరి అయ్యా జాగీరు కాదని హరీష్ రావు తెలుసుకోవాలన్నారు. నీళ్ళ అంశంపై తనకు, కేసీఆర్‌కు తప్పా ఎవరికీ ఏం తెలియదని హరీష్ అనుకుంటున్నారని, తెలంగాణ నీటిని ఏపీకి ధారాదత్తం చేసిందే కేసీఆర్ అని చామల కిరణ్ ఆరోపించారు. హరీష్ రావు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ పంచాయితీ మొదలైందన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం వినకపోతే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చునని అన్నారు. బనకచర్లపై ఏకగ్రీవ తీర్మాణం చేద్దామని అనుకునే సమయానికి ఆల్ పార్టీ మీటింగ్ నుండి బీఆర్ఎస్ ఎంపీ వాకౌట్ చేసారన్నారు. బేస్ వదిలి దోచుకునే ప్రయత్నం చేశారు కాబట్టే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారన్నారు. బేసిక్స్ కాదు తమకు ఎథిక్స్ ఉన్నాయి కాబట్టే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎంపీ చామల కిరణ్ అన్నారు.

## అంధ విద్యార్థుల గీతాలాపన

ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు. పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒడిశాలో నవశకం ప్రారంభం అయ్యింది



భువనేశ్వర్,జూన్ 20(ఆర్ఎన్ఎ): ఒడిశాలో మొదటిసారిగా ఏర్పడ్డ బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన, ప్రజా సేవలతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసిందని.. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజని ప్రధాని మోడీ అన్నారు. ఈ వార్షికోత్సవం కేవలం ప్రభుత్వ వార్షికోత్సవం మాత్రమే కాదని.. ఇది సుపరిపాలన స్థాపన వార్షికోత్సవమని అభివర్ణించారు. ఏడాదిలో ప్రజలకు సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి మోహన్ మాఝి, ఆయన మొత్తం బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. కాగా, 2024 జూన్ లో జరిగిన ఒడిషా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీని మట్టికరిపించి.. ఒడిషా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రాల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధి విషయంలో నవశకం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బిహార్ నుంచి ఒడిశా పర్యటనకు వెళ్లిన ఆయన.. రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మాట్లాడారు. సుపరిపాలన, ప్రజాసేవలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విజయవంతంగా ఒక ఏడాది పూర్తి చేసుకుందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. 'జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేశారు. వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారు. విందులో పాల్గొని చర్చించుకుందామని పిలిచారు. జగన్నాథుడి పుణ్యభూమికి వెళ్లడం నాకు ముఖ్యమని చెప్పా. ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించా'అని చెప్పారు. పూరీ జగన్నాథ ఆలయంలోని రత్న భాండాగారాన్ని తెరవాలన్న ప్రజల డిమాండ్‌ను భాజపా ప్రభుత్వం నెరవేర్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలనలో భారత్‌లో సుపరిపాలనకు చోటు లేకపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఒడిశా అవినీతి కేంద్రంగా నిలిచిందన్న ప్రధాని.. మౌలిక సదుపాయాల కల్పనలో అప్పటి ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని, క్రమంగా వాటిని అభివృద్ధి చేసేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.18,600 కోట్ల విలువైన 105 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 'ఒడిశా విజన్ డాక్యుమెంట్'ను ఆవిష్కరించారు. అలాగే పలు కొత్త రైళ్లను ప్రారంభించారు. ఒడిశా పర్యటన అనంతరం.. ప్రధాని విశాఖకు రానున్నారు. రాత్రి అక్కడే బస చేసి, శనివారం ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించబోయే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## ఎరుపెక్కిన వెలిశాల.. మావోయిస్ట్ నేత గాజర్ల రవికి కన్నీటి వీడ్కోలు



ఆకాంక్ష : మావోయిస్ట్ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అలియాస్ గణేష్ మృతితో ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు జరగనున్నాయి. గాజర్ల రవి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించిన క్రమంలో గ్రామం తీవ్ర ఉద్వేగానికి లోనైంది. ఆయన అభిమానులు, మావోయిస్టు సానుభూతిపరులు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో గ్రామానికి వచ్చారు. ఇప్పటికే గాజర్ల కుటుంబంలో ఆరుగురు ఉద్యమంలో అమరులయ్యారు.

## పోలవరంతో భద్రాచలం మునక:రాముడు తెలంగాణలో భూములు ఎపిలో

సర్వే నిర్వహించాలని కవిత అన్నారు. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 36లక్షల క్యూసెక్కుల నుంచి 50లక్షల క్యూసెక్కులకు పెంచుకుంటూ పోవడంతో ముంపు పెరిగిపోతోంది. మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కారం చేయాల్సిన అవసరముంది. పురుషోత్తమపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం



అన్నారు. 'ఏపీ.. కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడం వల్లే వివాదం మొదలైంది. పీఎఫ్ఆర్ ఇచ్చేముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేదికాదు. ఆంధ్రప్రదేశ్ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోంది. బనకచర్లపై కేంద్రం అన్ని రకాల చర్యలకు సిద్ధమైంది. ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒక రోజు కాదు నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాలమధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయన్నారు. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. వివాదాల పరిష్కారంలో నాకెలాంటి భేషజాలు లేవు. ఇద్దరు వ్యక్తులు కాదు.. రాష్ట్రాల మధ్య వ్యవహారం ఇది. విభజనచట్టం ప్రకారం ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే చెప్పుకోవాలి. విభజన చట్టం ప్రకారం గతంలో సీఎంల స్థాయిలో చర్చలు జరిపాం. అనేక అంశాలను సీఎం స్థాయిలో చర్చించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు. కింది రాష్ట్రంగా ఏపీకి హక్కులు ఉన్నాయంటున్నారు. అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయి. ఈనెల 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది. కేబినెట్‌లో బనకచర్లపై చర్చిస్తాం. ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలి. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలి. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. బనకచర్లపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. 2016, 2018లో ఏపీ సర్కారు రెండు జీవోలు ఇచ్చింది. ఏపీ జీవోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చింది. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగం. 86 రోజుల్లో 400 టీఎంసీలు తరలించేలా బనకచర్ల డిజైన్ చేశారు. గోదావరిలో 968 టీఎంసీలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వట్లేదు. కేటాయింపులు వాడుకునే అవకాశం ఇవ్వక పోవడంతోనే వివాదం. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిది. ఈ వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదు' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రం ఏపీతో వివాదాలు కోరుకోవట్లేదని.. కానీ ఎవరి కోసమో మా హక్కులు వదులుకోబోమని తేల్చి చెప్పారు. జూన్ 23న కేబినెట్ భేటీ నిర్వహించి.. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చిస్తామన్నారు. ఆ తర్వాత అవసరమైతే మేమే ఒక అడుగు ముందుకేసి బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ గవర్నమెంట్‌ని చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. చర్చల ద్వారానే జల వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలతో తెలంగాణ అనవసరమైన వివాదాలను కోరుకోవడం లేదని.. పైన ఉన్న కర్ణాటకతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నట్లే ఏపీతోనూ మంచి రిలేషన్ కొనసాగించుకోవాలనేది మా విధానమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మళ్లీ తెలంగాణ సెంటిమెంటును అడ్డంపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తోందని.. ఇప్పుడు గోదావరి జలాల ఇష్యూని చచ్చిపోయిన బీఆర్ఎస్ సంజీవనిలా వాడుకోవాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. తెలంగాణకు సాగునీటిలో విషయంలో అన్యాయం చేసిందే కేసీఆర్, హరీష్ రావు అని ఫైర్ అయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు బీజం పడిందే 2016 బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అని గుర్తు చేశారు. 2016-2018లో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వే చేయాలని ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని.. అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదు..? ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఎందుకు కోర్టులను ఆశ్రయించలేదని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను ఏపీకి తరలించుకుపోయేందుకు అపెక్స్ కౌన్సిల్లో అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు చెప్పే అబద్దాలకు దేవుడు కూడా ఆశ్చర్యపోతాడని, నేనేనా వీళ్లను సృష్టించిదని షాక్ అవుతాడని ఎద్దేవా చేశారు. హరీష్ రావు అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు తాటి చెట్టులా పెరిగాడు గానీ సరియైన నాలెడ్జి లేదన్నారు. నీటి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగడానికి ప్రధాన కారకుడు హరీష్ రావు అని ఆరోపించారు. ఇప్పుడు ప్రధాని మోడీకి చంద్రబాబు నాయుడు అవసరం. ఏపీలో మళ్ళీ ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబుకు గోదావరి వరద జలాల అవసరం. అలాగే తెలంగాణలో పార్టీని బతికించుకోవడానికి బీఆర్ఎస్?కు బనకచర్ల ఇష్యూ అవసరం. వీరంతా కలిసి మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేబినెట్ ఆమోదంతోనే కాళేశ్వరం డిజైన్లు రూపొందించారన్న బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డికి ట్యూషన్ మాస్టర్ కేసీఆర్.. కేటీఆర్‌కు లైజనింగ్ ఆఫీసర్ కిషన్ రెడ్డి అని సీఎం రేవంత్ సెటైర్ వేశారు.

## కెసిఆర్ హయాంలో మరో అక్రమం



కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఛత్తీస్ ఘడ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలు నిర్ణయించాయి. దీంతో మంత్రులు, సీఎం వారి ఐటీని వారి సొంత డబ్బుతో చెల్లిస్తున్నారు. దీని వల్ల ప్రజాధనం వృథం కావడం లేదు. దీనిపై సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది

## సన్న వడ్ల బోనస్ కూడా బోగసే



వేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రో÷-డడెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# టోలిచౌకిలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులు

## పోలీసుల కార్డెన్ సెర్చ్‌లో వెలుగులోకి సంచలన విషయాలు!



**ఆకాంక్ష :** వీసాల గడువు ముగిశాక కూడా అక్రమంగా భారత్‌లో నివసిస్తున్న విదేశీయులను గుర్తించే పనిలో పడ్డారు హైదరాబాద్ సౌత్ వెస్ట్ పోలీసులు. ఇందలో భాగంగానే శుక్రవారం టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారా మౌంట్ కాలనీలో కార్డన్ సర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో వీసాల గడువు పూర్తైన అక్రమంగా ఇక్కడే నివసిస్తున్న 18 మంది విదేశీయులను పోలీసులు గుర్తించారు. గత ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. దేశంలో ఇలాంటి అవాంచనీయ ఘటనలు మళ్లీ తలెత్తకుండా కట్టుదిట్టమైన భత్రద చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై గుర్తించి.. వారిని తిరిగి పంపించే అంశంపై దృష్టి పెట్టాయి. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్‌లోని టోలిచౌకి పీఎస్ పరిధిలో సౌత్ వెస్ట్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఈ కార్డెన్ సర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించగా వీసాల గడువు పూర్తయిన తర్వాత కూడా ఉంటున్నటువంటి విదేశీయులను గుర్తించారు. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 మంది విదేశీయులు వీసాలు గడువు పూర్తయినా కూడా ఇండియాలోనే ఉన్నట్లు గుర్తించారు. వీరు మెడికల్ ఎమర్జెన్సీ, స్టూడెంట్ వీసాల మీద 2023లో ఇండియాకు వచ్చిన వీరు వీసాల గడువు పూర్తైనా తిరిగి తమ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి జీవనం సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. వీరందరూ కెన్యా, నైజీరియా, ఈటోపియా, సోమాలియా దేశాలకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. వీరితోపాటు, సరైన పత్రాలు లేని 32 వాహనాలను, మద్యం బాటిల్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. అయితే గతంలో నైజీరియా నుంచి స్టూడెంట్ వీసా మీద ఇండియాకు వచ్చిన కొందరు విదేశీ యువకులు ఇదే కాలనీలో ఉంటూ వీసా గడువు పూర్తైన వెళ్లకుండా.. ఇక్కడ ఇల్లీగల్ యాక్టివిటీస్‌కు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలోనే అలాంటి వారు ఎవరైనా మళ్లీ ఇక్కడ ఉన్నారేమోననే అనుమానంతో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన వారి వివరాలను ఎఫ్ఆర్ఓకి పంపించి డిపోర్ట్ చేస్తామని సౌత్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్ వెల్లడించారు.

# త్వరలోనే రాష్ట్రంలో మరో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్




**మహబూబ్ :** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిష్టాత్మక రక్షణ రంగ ప్రాజెక్ట్ ఏర్పాటు పై ఆశలు రేకెత్తుతున్నాయి. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరణకు దేవరకద్ర మండలంలో అవకాశాలను పరిశీలిస్తున్నారు శాస్త్రవేత్తలు, అధికారులు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. గడచిన కొన్నేళ్లుగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ లోని బాలాపూర్ లో ఈ క్షిపణుల తయారీ యూనిట్ నెలకొల్పబడి ఉంది. దీన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే ఈ నెల 18న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్న నేపథ్యంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను సైతం విస్తరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. అలా సమావేశం ముగిసి మూడు రోజులు గడవకు ముందే బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. %ణ=ణూ% జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా, జైతీర్థ్ జోషి, %ణ=ణూ% డైరెక్టర్ డా,జీ.ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా, జీ. ఎ.ఎస్ సాంబశివప్రసాద్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులోని భూముల పరిశీలించారు. వీరికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూధన్ రెడ్డి సైతం భూముల పరిశీలనలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. %చీఃి 44, చీఃి% 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయి. అయితే పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు చెప్పారు. ఇక తాజా స్థల పరిశీలనతో హైదరాబాద్ - బెంగళూరు డిఫెన్స్ కారిడార్ మళ్ళీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం స్థల పరిశీలన జరిగిన ప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు జరిగితే డిఫెన్స్ కారిడార్ కు వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మిస్సైల్ కు అవసరమయ్యే విడిభాగాలు తయారీకి సంబంధిత %మీఎవీజు% పరిశ్రమలు అవసరం ఉంటుంది. దీంతో ఇలాంటి వాటితో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే ఆస్కారం ఉంది. ఇక బ్రహ్మోస్ క్షిపణిని భారత బ్రహ్మాస్త్ర గా భావిస్తారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి. తక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రువుల యాంటీ మిస్సైల్ సిస్టమ్ లకు దొరక్కుండా దూసుకుపోతాయి. బ్రహ్మోస్ క్షిపణుల్లో నాలుగు రకాలు భారత్ వద్ద ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలం, ఆకాశం నుండి ఉపరితలం, సముద్రం నుండి ఉపరితలం, నీటి అడుగు నుంచి అంటే జలాంతర్గాముల నుంచి ఉపరితలానికి ప్రయోగించగలవి. ఈ బ్రహ్మోస్ క్షిపణులు ధ్వని వేగం కంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతాయి.

# మావోయిస్టుల బంద్ సందర్భంగా సరిహద్దుల్లో ఉత్కంఠ

## కాంకేర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టుల మృతి....

**ఛత్తీస్‌గఢ్(ఆకాంక్ష న్యూస్) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లాలోని చోటే భేథియా ప్రాంతంలో పోలీసుల ప్రత్యేక బలగాలు కూంబింగ్ చేపట్టగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌కు దిగారు. ఎదురుకాల్పుల అనంతరం మృతి చెందిన మావోయిస్టుల వద్ద నుంచి ఎకె-47 రైఫిళ్లు, మందుగుండు సామాగ్రి, ఇతర సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో మావోయిస్టులు ఇవాళ (జూన్ 20) తెలుగు రాష్ట్రాల్లో బంద్‌కు పిలుపునివ్వడం ఉద్రిక్తతకు దారితీసింది. ముఖ్యంగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. భద్రాచలం ఏజెన్సీ పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో రాత్రివేళ ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలను నిలిపివేశారు. రహదారులపై స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు తనిఖీలు చేపడుతున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో కూంబింగ్ కొనసాగుతోంది. అనుమానితులను అదుపులోకి తీసుకుంటూ విచారణ చేపట్టినట్టు



సమాచారం. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలతోనే పరిస్థితిని నియంత్రణలో ఉంచామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు స్థానిక ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సహకరించాలని కోరారు.

- సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై నిఘా...

- కొనసాగుతుందంటున్న భద్రతా బలగాలు...
- ఏజెన్సీ ప్రాంతాల్లో పటిష్ట భద్రత.. డ్రోన్ల ద్వారా గాలింపు...

ఇక బంద్ నేపథ్యంలో కొన్ని ఏజెన్సీ గ్రామాల్లో భయం, ఆందోళన నెలకొంది. ప్రజలు అత్యవసర తప్పించి బయటకు రావడాన్ని నివారిస్తున్నారు. అధికారులు ప్రజలకు హామీ ఇస్తూ సమగ్ర భద్రత చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నారు. మృతుల వివరాలు గుర్తింపు ప్రక్రియలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల వివరాలు ఇంకా వెల్లడించబడలేదు. కానీ వారు డివిజనల్ స్థాయి కీలక నేతలు కావచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారిక వర్గాల ప్రకారం -**

ఇది అనూహ్య ఎదురుకాల్పు. భద్రత బలగాల పై దాడికి ప్రయత్నించడంతో కాల్పులు జరిపాం. మృతుల వద్ద నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. ప్రాంతంలో సర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది” అని ఓ పోలీసు అధికారి పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల్లో కదలికలు పెంచినట్లు ఉన్నత స్థాయి వర్గాలు చెబుతున్నాయి. పోలీస్, గ్రేహౌండ్స్ బలగాలు అందుకు అనుగుణంగా అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ ఘటనల నేపథ్యంలో సరిహద్దు భద్రతపై మరింత పట్టు సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# బోనాలు వాయిదా..కీలక ప్రకటన చేసిన దేవాదాయ శాఖ మంత్రి



**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ భద్రకాళి అమ్మవారి బోనాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కొందరి అభ్యంతరాలు, తప్పుడు ప్రచారం దీనికి కారణంగా తెలియజేశారు. ఆగమ శాస్త్రం ప్రకారం శాకాహార బోనాలే నిర్వహించాలనుకున్నా.. మాంసాహార ప్రచారం జరిగిందని మంత్రి వివరించారు. రాజకీయాల కోసం వివాదాలు సృష్టించకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. స్థానిక ఈవో, వేద పండితులు కూడా శాకాహారాన్నే ధృవీకరించారన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించి ఈ నిర్ణయం తీసుకున్నామని.. భవిష్యత్ కార్యాచరణపై సంప్రదింపులు జరుపుతామని మంత్రి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వరంగల్ భద్రకాళి అమ్మవారికి నిర్వహించతలపెట్టిన బోనాల ఉత్సవాలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ప్రకటన చేశారు. ఈ నెల 22వ తేదీన జరగాల్సిన ఈ పవిత్ర కార్యక్రమం, కొందరి అభ్యంతరాలు, సోషల్ మీడియాల్లో వ్యాపించిన తప్పుడు ప్రచారం నేపథ్యంలో వాయిదా పడింది. పవిత్రమైన పండుగ రోజున అనవసర వివాదాలు సృష్టించి.. వాటికి రాజకీయ రంగు పులమబడతాయనే అనుమానంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారికి బోనాలు నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ కార్యక్రమానికి సంబంధించి కొంతమంది నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా.. భద్రకాళి ఆలయంలో మాంసాహార బోనాలు నిర్వహించాలని కొందరు తప్పుడు ప్రచారం చేయడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. దీనిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయ పరిధిలో శాకాహార బోనాలే ఉంటాయని.. స్థానిక ఈవో (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్), వేద పండితులు, ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేశాయి. ఆగమ శాస్త్రం ప్రకారమే.. వేద పండితుల నిర్ణయం మేరకే భద్రకాళి ఆలయంలో బోనాలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. అయినప్పటికీ.. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే 'మాంసాహారంతో బోనాలు నిర్వహిస్తున్నారు' అని దుష్ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అయోమయాన్ని సృష్టించారు. పండుగకు రాజకీయాలను ముడిపెట్టి, అసాంఘిక శక్తులను ప్రేరేపించి గొడవలు సృష్టిస్తారనే అనుమానంతోనే ఈ కార్యక్రమాన్ని రద్దు చేయక తప్పలేదని మంత్రి సురేఖ తెలిపారు. 'రాజకీయాల కోసం భక్తుల మనస్సుల్లో దుష్ప్రచారం నింపడం మంచిది కాదని ఆమె హితవు పలికారు. పండుగ ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాక అన్ని విషయాలు మాట్లాడుకుందామని పేర్కొన్నారు. స్థానిక ప్రజల మనోభావాలను, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారి బోనాల నిర్వహణపై సంప్రదింపులు జరిపిన అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ప్రభుత్వం భావిస్తోంది. భద్రకాళి అమ్మవారి విశిష్టతను పెంపొందించేందుకు.. ప్రభుత్వం వేద పండితుల సలహా మేరకు, ప్రజాప్రతినిధుల సూచనల ఆధారంగా తగిన సమయంలో బోనాలను వైభవంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉందని కొండా సురేఖ హామీ ఇచ్చారు. ఈ వాయిదా కేవలం తాత్కాలికమేనని.. భవిష్యత్తులో మరింత శోభాయమానంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉత్సవాలు జరుగుతాయని ప్రభుత్వం భక్తులకు భరోసా ఇస్తోంది.

# పెన్షన్ అవకతవకలపై ప్రభుత్వం ఫోకస్..డిజిటల్ ఆడిట్ దిశగా అడుగులు!

**ఆకాంక్ష :** రాష్ట్రంలోని పెన్షన్ పంపిణీ అవకతవకలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకం తరహాలో చేయూత పెన్షన్లపై సామాజిక తనిఖీలు నిర్వహించాలని యోచిస్తోంది. పెన్షన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత సాధించడం, అక్రమాలను అరికట్టడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందిస్తున్నటు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అందిస్తున్న చేయూత, ఆసర పెన్షన్‌ల పంపిణీలో ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో.. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకం తరహాలో ఇప్పుడు చేయూత పెన్షన్ల పంపిణీపై కూడా సామాజిక తనిఖీలు నిర్వహించాలని యోచిస్తోంది. ఇందుకోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 44.20 లక్షల మందికిపైగా ప్రజలు చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వీరిలో వృద్ధులు 16.44 లక్షలు, వితంతువులు 15.85 లక్షలు, దివ్యాంగులు 5.16 లక్షలు, ఒంటరి మహిళలు 1.43 లక్షలు, గీత కార్మికులు 67 వేల మందికిపైగా ఉన్నారు. అలాగే బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, బీడీ టేకెదారులూ ఈ లబ్ధిదారుల జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం సాధారణ పెన్షన్ రూ.2,016 కాగా, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున మంజూరవుతోంది. అయితే ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నట్టు




ప్రభుత్వానికి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెన్షన్ల విధానంలో అవకతవకలను నివారించి, పారదర్శకతను పాటించేందుకు సామాజిక తనిఖీలు చేపట్టే విషయమై ప్రభుత్వం దృష్టి సారించింది. జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్నట్లుగా, చేయూత పెన్షన్లపై కూడా సామాజిక తనిఖీలు చేయాలన్న ప్రణాళిక కొనసాగుతోంది. ఈ తనిఖీల ద్వారా అక్రమాలను గుర్తించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడమే ముఖ్య ఉద్దేశ్యం. నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిగితే, తక్షణమే నివేదికలు సమర్పించి నష్టాన్ని రికవరీ చేయాలని అధికారులు భావిస్తున్నారు. పరిశీలనలు ప్రారంభించే ముందు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సదరు విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించనుంది. తద్వారా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం, వాస్తవ లబ్ధిదారులకు ప్రభుత్వం సేవలు అందించనుంది.

# సిద్దిపేట జిల్లాలోని ఆ ఏరియాలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభిస్తాం: మంత్రి వివేక్

**దుబ్బాక ఆకాంక్ష :** దుబ్బాకలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని మంత్రి వివేక్ ప్రకటించారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తోందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం త్వరలో ప్రారంభమవుతుందని.. అన్ని హామీలను అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి స్పష్టం చేసింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని రాష్ట్ర మంత్రి వివేక్ ప్రకటించారు. దుబ్బాకలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా పాల్గొన్న వివేక్.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ నూతన పాఠశాల దుబ్బాక ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తుందని.. భవిష్యత్ తరాలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దేందుకు




దోహదపడుతుందని ఆశిస్తున్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించిందని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీని చేపడుతోందని వివరించారు. రాష్ట్ర ప్రజలందరూ తమ సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని.. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛను అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రధానమైన లక్ష్యమని, దీనికోసం నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. ముఖ్యంగా.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం గృహిణులకు భారీ ఆర్థిక ఊరటను కల్పించిందని తెలిపారు. అలాగే.. రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని.. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతుల రుణాలను మాఫీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందిస్తున్నామని.. అంతేకాకుండా సన్న వడ్లు పండించిన వారికి ఎకరానికి రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇది రైతన్నలకు అదనపు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే సదుద్దేశంతో రేషన్ ద్వారా వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇవి కేవలం హామీలు మాత్రమే కాదని.. ఆచరణలో చూపిస్తున్న పథకాలని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో సహా అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం కూడా ప్రారంభమవుతుందని ఆయన ప్రకటించారు. ఇది యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో రూపొందించబడింది. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా తాను ప్రజలకు, అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వివేక్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దుబ్బాకలో ప్రతిపాదించిన సమగ్ర పాఠశాల నిర్మాణం, కొనసాగుతున్న సంక్షేమ పథకాలు ఆ ప్రాంత ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులను తీసుకువస్తాయని.. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన' నినాదానికి కట్టుబడి ఉందని చాటి చెబుతున్నాయి.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద దరఖాస్తులు:వారికి రూ.2 లక్షల సాయం..!



**సింగరేణి ఆకాంక్ష :** సింగరేణి సంస్థ 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తోంది. చైర్మన్ ఎన్.బలరామ్ ఈ విషయాన్ని తెలిపారు. జూన్ 23 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రూ.1 లక్ష ప్రోత్సాహకం అందిస్తారు. సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా ఇది వర్తిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనలతో గత ఏడాది ప్రారంభమైన ఈ పథకం మంచి ఫలితాలు ఇచ్చింది. గత ఏడాది 7 మంది సివిల్స్‌లో విజయం సాధించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు.. ముఖ్యంగా ప్రతిభావంతులైన సివిల్ సర్వీసెస్ ఆశావహులకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. సింగరేణి సామాజిక బాధ్యత లో భాగంగా చేపట్టిన ' రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ' పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ శుక్రవారం ప్రకటించారు. ఈ పథకం కింద, యూపీఎస్సీ (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రూ.1 లక్ష నగదు ప్రోత్సాహకాన్ని అందించనున్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారికి ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాలను ఇచ్చిందని బలరామ్ తెలిపారు. 2024 సంవత్సరంలో 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సహాయం అందించగా.. వారిలో 20 మంది మెయిన్స్ పరీక్షలోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారికి అదనంగా మరో రూ.1 లక్ష సాయం కూడా అందించారు. వారిలో ఏడుగురు సివిల్స్ పరీక్షలో సత్తా చాటి.. ఉన్నత స్థానాలను సాధించారని ఆయన వివరించారు. ఈ సారి కూడా ఇంటర్వ్యూకు హాజరయ్యే వారికి మరో రూ.లక్ష అందించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు ఈ పథకాన్ని కొనసాగిస్తున్నట్లు బలరామ్ వెల్లడించారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు ఉత్పత్తితో పాటు, తమ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యా, ఆరోగ్య, సామాజిక రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం యువతలో సివిల్ సర్వీసెస్ పట్ల ఆసక్తిని పెంచి.. ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనుకబడిన వారికి ఒక భరోసాను కల్పిస్తుంది. ఇది తెలంగాణ నుంచి మరిన్ని సివిల్ సర్వెంట్లు రావడానికి దోహదపడుతుంది. రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు పెట్టుబడిగా ఈ పథకం నిలుస్తుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఆశావహులకు మానసిక స్థైర్యాన్ని కూడా అందిస్తుంది, తద్వారా వారు ఎలాంటి ఆందోళన లేకుండా తమ పరీక్షలపై దృష్టి సారించగలరు. ఈ పథకం తెలంగాణ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# దివ్యాంగులకు తీపి కబురు.. ఇక వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ..

**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల జారీని సెర్ప్ వేగవంతం చేసింది. వైకల్య పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులకు రూ.10 లక్షల బడ్జెట్ ఇచ్చింది. ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని ఆదేశించింది. ఆడియాలజిస్టులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత తీర్చాలని వైద్య విద్య విభాగానికి లేఖ రాసింది. అంతే కాకుండా.. దివ్యాంగులకు సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువును జూన్ 27 వరకు పొడిగించారు . https://tgobmms. cgg.gov.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. సెర్ప్ సీఈఓ దివ్యాదేవరాజన్ ప్రక్రియ పర్యవేక్షణపై హామీ ఇచ్చారు. ఇది దివ్యాంగుల సాధికారతకు ఒక ముఖ్యమైన చర్యగా చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి, వారి సాధికారతకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. ఆ దిశగా.. పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) దివ్యాంగులకు వైకల్య ధ్రువీకరణ పత్రాలను(సదరం) సత్వరమే అందజేసేందుకు ప్రత్యేక చర్యలకు చేపట్టింది. ఈ పత్రాలు అనేక ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలను పొందడానికి కీలక ఆధారాలు కావడంతో.. వాటి జారీలో జాప్యాన్ని నివారించేందుకు సెర్ప్ వినూత్న ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఈ ప్రయత్నం దివ్యాంగులకు ప్రభుత్వ సహాయాన్ని మరింత వేగంగా చేరువ చేస్తోంది. దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా సెర్ప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన దశ అయిన వైకల్య పరీక్షలను నిర్వహించే ఆసుపత్రులకు రూ.10 లక్షల చొప్పున బడ్జెట్‌ను కేటాయించింది. అవసరమైతే అదనపు నిధులు సైతం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇది ఆసుపత్రుల్లో పరీక్షల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేకాకుండా.. ప్రతి ఆసుపత్రిలో కచ్చితంగా ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈఓ) ఉండాలని ఆదేశించింది. పనిభారం ఎక్కువగా ఉన్నచోట ఇద్దరు డీఈఓలను వినియోగించుకునే వెసులుబాటును కూడా కల్పించింది. గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది.. డీఈఓల నియామకంతో ఈ జాప్యం తగ్గుతుంది. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న మరో ప్రధాన సమస్య ఆడియాలజిస్టులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత. దీనిని పరిష్కరించాలని కోరుతూ సెర్ప్, వైద్య విద్య విభాగం డైరెక్టర్‌కు ప్రత్యేకంగా లేఖ రాసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణుల కొరతను తీర్చడంతో పాటు.. అవసరమైతే ప్రైవేటు వైద్య నిపుణులను సైతం ఈ సేవలకు వినియోగించాలని సూచించింది. సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ... ధ్రువీకరణ పత్రాల జారీని సులభతరం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రోజువారీ పర్యవేక్షణతో పాటు ప్రతి వారం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లతోనూ సమీక్షిస్తామని తెలిపారు. ఈ పత్రాలు వారికి విద్య, ఉద్యోగాలు, రవాణా, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు, రాయితీలు పొందడానికి అవసరం అవుతాయి. ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు, దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందించడంలోనూ తెలంగాణ ప్రభుత్వం చురుకైన పాత్ర పోషిస్తోంది. వీల్‌చైర్లు, కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, ఇతర అవసరమైన పరికరాలను అందించేందుకు వికలాంగులు, వయోవృద్ధులు శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ సహాయ ఉపకరణాల కోసం కోరిన దరఖాస్తుల గడువును జూన్ 27వ తేదీ వరకు పొడిగిస్తూ వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య కట్టడిపై అధికారుల ఫోకస్



**ఆకాంక్ష :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు ప్రారంభమయ్యాయ్. గతంలో అంతా మాన్యువల్‌గా నడిచిన వ్యవస్థను కొన్నాళ్ల క్రితం ఆటోమేషన్‌లోకి తీసుకొచ్చారు. ఆ ఆటోమేషన్ వల్ల కొత్త సమస్యలు తలెత్తడంతో ఇప్పుడు మరో అధ్యయనం మొదలైంది. మరోవైపు డ్రోన్లు, హైరైజ్ కెమెరాలనూ వాడాలని డిసైడయ్యారు. అసలు హైదరాబాద్‌లో ప్రస్తుతం ట్రాఫిక్ పరిస్థితి ఏంటి...? సమస్యలు ఎలా ఉన్నాయి...? పబ్లిక్‌లో అసహనం ఎంత.. దాన్ని ఎలా మార్చబోతున్నారు...? భాగ్యనగరంలో ట్రాఫిక్ కష్టాలు అన్నీఇన్నీ కావు...! ప్రస్తుతం హైదరాబాద్‌లో నాలుగు రకాల సమస్యలను వాహనదారులు ఎదుర్కొంటున్నారు. అందులో మొదటిది మాన్యువల్ నుంచి ఆటోమేషన్‌కి సిగ్నలింగ్ వ్యవస్థ మారడం. డిపార్ట్‌మెంట్‌లో మ్యాన్ పవర్ తక్కువగా ఉండటంతో ఈ ఆటోమేషన్‌కి మొగ్గుచూపారు. దీంతో రెడ్ అండ్ గ్రీన్ సిగ్నల్స్‌కి ఓ టైమ్‌ని సెట్ చేస్తే చాలు పని అయిపోయినట్లే. సెట్ చేసిన టైమ్‌ని పట్టి సిగ్నల్స్ పడుతుంటాయి. ఇక్కడ ట్రాఫిక్స్ పోలీసుల అవసరం లేదు. ఏవైపు నుంచి ఎంత ట్రాఫిక్ వస్తుందో%ా% ఎటువైపు వాహనాలు ఎక్కువగా వెళు_న్నాయో అనవసం. దీంతో వాహనదారులకు చిర్రెత్తుతోంది. ఇక రెండో సమస్య%ా% అడ్డగోలు సిగ్నలింగ్ డ్యూరేషన్. ఏ ట్రాఫిక్ దగ్గరైనా 180 నిమిషాలకు మించి రెడ్ సిగ్నల్ ఉండకూడదన్నది ఒక రూల్. ఆయితే ఆ 180 సెకన్లు దాటిన తర్వాత గ్రీన్ లైట్ ఎంత సేపు ఉంటోందో తెలుసా.. కేవలం 30 సెకన్లు. కొన్నిచోట్ల అయితే 15, 20 సెకన్లు కూడా ఉంటోంది. ఫలితంగా రయ్యిన వెళ్లిపోవాల్సిన చోట కూడా 4 సిగ్నళ్ల సమయం వేచి ఉండాల్సిన పరిస్థితులు రావడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇక మూడోది యూటర్న్‌లు. చాలాచోట్ల సిగ్నల్స్ తీసేసి%ా% కొద్ది దూరంలో %ఖ% టర్న్‌లు ఏర్పాటు చేయడం సమస్యకు పరిష్కారంగా పోలీసులకు కనిపించింది. అయితే ఒక్కోసారి కిలోమీటర్‌పైన వెళ్తే గానీ.. %ఖ% టర్న్ ఉండకపోవడంతో అక్కడ ట్రాఫిక్ జామ్‌లు తప్పడంలేదు. ఇది కొంత మేర సత్ఫలితాన్నిస్తున్నా%ా% ఎక్కడ యూ టర్న్‌లు అప్లై చేయాలో, ఎక్కడ చేయకూడదో పూర్తి అధ్యయనం జరగకపోవడం ఇబ్బందిపెడుతోంది. ఇక నాలుగోది ఫుట్‌పాత్‌ల ఆక్రమణ. వీటి వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. అయితే రోప్ అనే వ్యవస్థ ద్వారా ఆ ఆక్రమణలను విజయవంతంగా తొలగించించారు. ఫలితంగా 18 కిలోమీటర్ల వేగం ఇప్పుడు 26కి పెరిగింది. అయినా అక్కడక్కడా ఇబ్బందులు తలెత్తూనే ఉన్నాయి. ఇకీ నాలుగు సమస్యలపై అధ్యయనం చేసిన అధికారులు%ా% ఓ రెండు సొల్యూషన్స్‌పై వర్కౌట్ చేస్తున్నారు. అందులో ఒకటి.. డ్రోన్ కెమెరాలు వాడడం. వీటిల్లో ఒకటి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ దగ్గర ఏర్పాటు చేస్తారు. మరొకటి ఐటీ కారిడార్‌లో వాడబోతున్నారు. ఇంకొకటి కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంటుంది. సో ఈ డ్రోన్లు ఇచ్చే సమాచారం ఆధారంగా అప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు. ఇక రెండో ప్రయత్నం%ా% ముఖ్యమైన కూడళ్లలో భారీ భవంతులపై హైరైజ్ కెమెరాలను ఏర్పాటు చేయడం. 360డిగ్రీస్‌లో తిరుగుతూ లాంగ్ డిస్టెన్స్‌ను కూడా కవర్ చేస్తూ ట్రాఫిక్ దృశ్యాల్ని చూపిస్తుంటాయి హైరైజ్ కెమెరాలు. దీంతో అప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకునే అవకాశం దొరుకుతుంది. ఇదే విషయాన్ని చెప్పారు నగర సీపీ సీవీ ఆనంద్. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. త్వరలోనే మంచి రిజల్ట్స్ చూస్తారన్నారు. మొత్తంగా%ా% అధికారులు వర్కౌట్ చేస్తున్న కొత్త పద్ధతులు ఎలాంటి రిజల్ట్స్ ఇస్తాయన్నది తెలియాలంటే కాస్త ఆగాల్సిందే.

# కొట్లాడితే ఏమొస్తుంది.. కూర్చుని మాట్లాడుకుంటే పోలా.. బేసిన్‌లో నీళ్లకు భేషజాలు ఎందుకు?: సీఎం రేవంత్




**ఆకాంక్ష :** కొట్లాడుకుంటే ఏమొస్తుంది? కూర్చుని పరిష్కరించుకుంటే సరిపోద్ది కదా. బేషజాలకు పోతే ఏమొస్తుంది. బేసిన్ల లెక్కలు తేల్చుకోవడమే కదా కావాల్సింది. రండి.. మాట్లాడుకుందాం.. నీటి వాటాలపై క్లారిటీకి వద్దామంటూ.. ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య తెగని పంచాయితీని పరిష్కరించుకుందామన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య తెగని పంచాయితీ ఏదైనా ఉందంటే.. అది జల జగడమే. గోదావరి, కృష్ణా నదిపై ప్రాజెక్టులు, నీటి కేటాయింపుల విషయంలో మొదటి నుంచీ వివాదాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఏపీ బనకచర్ల ప్రతిపాదనతో జల జగడం మరింత ముదిరింది. ఈ ప్రాజెక్ట్‌తో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని ఏపీ వాదిస్తున్నప్పటికీ.. తెలంగాణలో పార్టీల మధ్య యుద్ధమే నడుస్తోంది. బనకచర్లను అడ్డుకుని తీరాలనే లక్ష్యంతో ఉన్నాయి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు. ఈ విషయంపై కేంద్రాన్ని సైతం సంప్రదించింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ విషయంలో ఓ వైపు పోరాటం చేస్తూనే.. మరోవైపు రాజీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. జూన్ 23న కేబినెట్ సమావేశం తరువాత ఏపీని చర్చలకు పిలుస్తామంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6, 7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు. ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించాంమని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

# దేశాభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యాభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కార్ తో నే సాధ్యం : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)




**విజయవాడ, ఆకాంక్ష :** ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు. దేశ, రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యాభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యం.మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలి.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యం ఉదయం పూట యోగాసనాలు సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. ప్రస్తుత యాంత్రికరణ జీవితంలో దీర్ఘకాలిక రుగ్మతల నుంచి ఉపశమనం లభించడానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు.యోగ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించేలా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014లో జరిగిన యూఎన్ ప్రసంగంలో చొరవ తీసుకున్నారని, దీనికి సంబంధించిన తీర్మానానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించిందని ఎంపీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాలు దీనికి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చరిత్రలో నిలిపేలా విశాఖపట్నం వేదికగా ఏర్పాట్లు చేసిందని ఎంపీ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ కోరారు.

# కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బండి రామకృష్ణ



**విజయవాడ, ఆకాంక్ష :** విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా సూర్యారావుపేట పీసపాటి వారి వీధిలో ఉన్న కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు.డీసీఎంఎస్ పరిధిలో రైతులకు సేవ చేసే అవకాశాలను పరిశీలించారు. అనంతరం డిసిఎంఎస్ పరిధిలో ఉన్న భూముల,గిడ్డంగుల, మూల నిధులు రావలసిన నిధుల గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నదాతకు మేలు చేసే విధంగా కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ మార్కెట్ సొసైటీని తీర్చిదిద్దుతామన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అతి తక్కువ ధరకు లభ్యమయ్యేలా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా కోఆపరేటివ్ సొసైటీ మార్కెట్ పరిధిలో నూతన దుకాణాలను 15 రోజుల్లో ఏర్పాటు చేసి అన్నదాతకు మేలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు.రైతులకు ఏ పంట వేస్తే లాభసాటిగా ఉంటుందో అవగాహన కల్పించి ఆ పంటలను ప్రోత్సహిస్తామన్నారు. భారతదేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి కేంద్రీకరించి వాటిని మన నేలలో పండించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.అందరూ ఒకే రకమైన పంటలను పండించడం వల్ల గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోవలసిన పరిస్థితి వస్తుందని దీనిపై పూర్తిగా అధ్యయనం చేసి డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహించి తద్వారా రైతుకు లాభదాయకమైన పంటలను పండించేందుకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు బిజినెస్ మేనేజర్ యు.వి.ప్రసాద్ రావు, మేనేజర్ ఆర్.రమేశ్ బాబు, (ఓ ఎస్ డి)వి.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ బీచ్ లో జరిగే యోగ ప్రదర్శనలో ఇద్దరు కృష్ణా జిల్లా యోగ మాస్టర్ లు




**మచిలీపట్నం, ఆకాంక్ష :** ఈ నెల 21 వ తేదీన విశాఖపట్నం బీచ్ లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కు కృష్ణాజిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు యోగ మాస్టర్ లను అధికార పూర్వకంగా పంపించింది.రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో మచిలీపట్నం కు చెందిన యోగ మాస్టర్ ముదిగొండ శాస్త్రి, గుడివాడ కు చెందిన యోగ మాస్టర్ కె సింధూలు విజేతలుగా నిలిచారు. యోగ గురువులు ముదిగొండ శాస్త్రి యోగా నినాదాలు పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే మరో యోగ గురువు కె. సింధు సోలో యోగ ఆసనాల పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందారు. వీరిద్దరినీ జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అభినందిసూ ప్రత్యేక వాహనం ఏర్పాటుచేసి విశాఖపట్నం పంపారు.యోగా గురువులు ముదిగొండ శాస్త్రి 79 సంవత్సరాల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా యోగా మాస్టర్ ట్రైనీ గా 25 రోజుల నుంచి వివిధ సందర్భాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు, మచిలీపట్నం నగర పాలక సంస్థ ఉద్యోగులకు, మండల పరిషత్ ఉద్యోగులకు, లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, లేడీ యాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాంజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,నిమ్మకూరు గురుకుల పాఠశాల,నిమ్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ నేపథ్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇటీవల మంత్రులు కందుల దుర్గేష్,సత్య కుమార్ యాదవ్, తదుపరి మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావులు ముదిగొండ శాస్త్రి , కె సింధూ లను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించివిశాఖ వెళుతున్న వీరిద్దరికీ ప్రసంశా పత్రాలు అందచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్ లో వీరిద్దరూ విశాఖపట్నం బీచ్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుట యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయనున్నారు.

# సులభతర వాణిజ్యంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** సులభతర వాణిజ్యంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి కార్యాలయం నుండి సులభతర వాణిజ్యంపై సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,995 మంది పారిశ్రామికవేత్తలకు గత సంవత్సరం ఫిబ్రవరి 1 వ తేదీ నుండి ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 వ తేదీ వరకు 17 ప్రభుత్వ శాఖల ద్వారా పలు పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక మండలి పరిధిలో పారిశ్రామికంగా చేపట్టిన సరళీకృత విధానంలో ప్రతి ఏటా ర్యాంకింగ్ ఇస్తుందన్నారు. ఆ ప్రకారం ఈసారి 2024-25 సంవత్సరానికి అనుమతులు పొందిన వారితో అభిప్రాయాలు సేకరించి ర్యాంకింగ్ ఇవ్వబోతుందన్నారు. అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖల అధికారులు వారికి చెందిన లబ్ధిదారులైన వ్యాపారవేత్తలతో సానుకూలంగా మాట్లాడి వారు ఆన్లైన్ పోర్టల్ ద్వారా అందించిన సేవలను గుర్తు చేస్తూ మరోసారి అవగాహన కలిగించాలన్నారు. లబ్ధి పొందిన వారి నుండి ఎలాంటి ప్రతికూల ప్రతిస్పందన రాకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.సులభతర వాణిజ్యంలో తప్పనిసరిగా జిల్లా మొదటి స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శ్రీనివాసరావు, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఆశారాణి, సి పి డి సి ఎల్ ఎస్ ఈ సత్యానందం, కర్మాగారాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు, తూనికలు కొలతల ఉప కమిషనర్ చైతన్య కృష్ణ, బాయిలర్స్ తనిఖీ అధికారి శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన..




**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి :** శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత, అభివృద్దే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరిక పూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్, హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రటరీ సిద్ధయ్య, శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి, మల్లేష్ యాదవ్, పవన్, శశాంక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ అందించే సేవలు వెలకట్టలేనివి:మంత్రి కొల్లు రవీంద్ర






**మచిలీపట్నం, ఆకాంక్ష :** రెవెన్యూ శాఖ అందించే సేవలు వెలకట్టలేనివని, అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శుక్రవారం రెవెన్యూ దినోత్సవమును పురస్కరించుకొని నగరంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ పాపారావు తదితరులు పాల్గొని రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రెవిన్యూ దినోత్సవం సందర్భంగా వారు ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన రెవిన్యూ అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఉద్యోగుల వారసులు 64 మందికి కారుణ్యనియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దాదాపు 238 సంవత్సరాల క్రితం ఏర్పాటైన రెవెన్యూ శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవంను నిర్వహించాలని ఆదేశించటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఉపద్రవం వచ్చినా భూ సమస్య ఉన్నా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మొదటిగా స్పందించి అండగా ఉండేది రెవెన్యూ విభాగం ఉద్యోగులే అని గర్వంగా చెప్పగలమన్నారు. జనన మరణ, కుల, ఆదాయ తదితర ఎలాంటి సర్టిఫికెట్లు అయినా రెవెన్యూ విభాగం అందించే సేవలు కొనియాడదగినవన్నారు. ప్రగతిలో ముందుకెళ్లడంలో వారిది ప్రత్యేక పాత్ర అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చే సమస్యల్లో కూడా ఎక్కువ భాగం రెవెన్యూకు సంబంచినవే అన్నారు. ఏ ప్రభుత్వంలో పనిచేసినా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నీతి, నిజాయితీ, చట్ట ప్రకారం వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం, ఉద్యోగులు చేసే ప్రతి పనికి జవాబుదారీగా ఉండాలన్నారు .ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదీన రెవెన్యూ దినోత్సవమును జరుపుకుంటున్నామని, ఆ శుభదిన సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీకి చెందిన విధి నిర్వహణలో ఆకస్మిక, అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించిన ఉద్యోగుల వారసులకు రెవిన్యూ విభాగంలో కారుణ్య నియామకాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ఆర్టీసీలో సరిపడ ఉద్యోగాలు లేకపోవడంతో వారి అర్హతలకు తగిన విధంగా రెవెన్యూ విభాగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయం అన్నారు. 536కు 354 మందిని రెవెన్యూ విభాగంలో కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించడం వారి జీవితాల్లో గొప్ప వెలుగును నింపటం వంటిదని, అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ప్రభుత్వ ఆస్తి అని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో ప్రజా ప్రతినిధులతో పాటు రెవెన్యూ అధికారుల పైన అంతే బాధ్యత ఉందని, గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, బాపులపాడు వంటి మండలాల్లో ఎంతో విలువైన పలు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని, భవిష్యత్తులో అభివృద్ధి కోసం అవసరమయ్యే ఆ భూములను కాపాడాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో కెల్లా రెవెన్యూ శాఖ ప్రత్యేకమైందని, రెవెన్యూ విభాగం తలచుకుంటే ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహించగలదన్న నమ్మకం కల్పిస్తుందన్నారు. రెవెన్యూ విభాగం ప్రతి అభివృద్ధి పనిలో వెన్నుముకగా వ్యవహరిస్తుందన్నారు. వ్యక్తిగత, కుటుంబ సంతోషాలను సైతం పక్కనపెట్టి శాఖ కోసం కష్టపడి పని చేస్తారని వారి సేవలను కొనియాడారు. అయితే కొన్ని బాధ్యతలను నిర్వహించే విషయంలో తెలివిగా వ్యవహరించాలని, ముఖ్యంగా కోర్టు కేసులకు సంబంధించి రికార్డులను పక్కాగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా రెవెన్యూ చట్టాలు, అంశాల పట్ల విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఎంతో కీలకమైన రిసర్వే జరుగుతుందని, భవిష్యత్తులో ఎలాంటి భూసమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నిక్కచ్చిగా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కారుణ్య నియామకాలకు కృషి చేసిన డిఆర్ఓ, కలెక్టరేట్ ఏవోని ఆయన ఈ సందర్భంగా అభినందిస్తూ.. ఉద్యోగ అవకాశాలు పొందినవారు అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ఎంపీ మాట్లాడుతూ మనిషి పుట్టుక నుంచి మరణం వరకు రెవెన్యూ విభాగం నుంచే అధిక మొత్తంలో సేవలు పొందుతామని అన్నారు. వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, ఓటు హక్కు, పట్టాదారు పాసు పుస్తకాలు తదితర పత్రాల జారీ, భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం తదితర సేవలను అందిస్తూ ప్రజలతో మమేకమై ఉంటారని వారి సేవలను కొనియాడారు.ఎస్పీ మాట్లాడుతూ రెవెన్యూ సేవలను గుర్తించేందుకు ఒకరోజును ఏర్పాటు చేయటం రెవెన్యూ శాఖకు గర్వకారణం అన్నారు. ప్రజల గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ పారదర్శకతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో సంభవించిన వరదలు, సాధారణ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించి నిరుపమాన సేవలు అందించారని అభినందించారు. ప్రస్తుతం జిల్లాలో రీ సర్వే సమర్థవంతంగా చేస్తున్నారని, రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. 22 ఏ నిషేధిత భూముల గుర్తింపు, తొలగింపు, ధాన్యం సేకరణ వంటి కార్యక్రమాలను రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు తదితరులు ప్రసంగించి రెవిన్యూ శాఖ అందిస్తున్న సేవలను అభినందించారు. శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అతిథులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతి, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయ ప్రసాద్, రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంటి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో కొనసాగుతున్న ప్రవేశాలు..ఈ సారి ప్రత్యేకతలివే




**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ మోడల్ స్కూళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ సాగుతున్నది. ఆరో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సీట్లు కలవు అని అదనపు డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. విద్యార్థులు దగ్గరలోని స్కూళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. 6, 7, 8వ తరగతులవారికి ప్రత్యేకంగా ఇంగ్లీష్ గ్రామర్ కోర్సు నేర్పిస్తున్నారని వెల్లడించారు. దీనికోసం ప్రత్యేకంగా బుక్స్ అందిస్తారు. నాణ్యమైన ప్రభుత్వ విద్యకు ఇది ప్రోత్సాహం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ప్రవేశాల ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా కొనసాగుతోంది. ఆరో తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా సీట్లు అందుబాటులో ఉన్నాయని మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి వెల్లడించారు. ఈ ఆధునిక ప్రభుత్వ విద్యా సంస్థలు గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాయి. విద్యార్థులు తమకు సమీపంలోని మోడల్ స్కూళ్లను సందర్శించి.. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు.

### వినూత్న అభ్యాస విధానాలు..

విద్యారంగంలో వెనుకబడిన బ్లాకులలో ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడం మోడల్ స్కూళ్ల ప్రత్యేకత. ఈ పాఠశాలలు కేవలం అకడమిక్ పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసంపై దృష్టి పెడతాయి. బోధనా ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగంగా.. ఆరో తరగతి, ఏడో తరగతి, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంగ్లీష్ గ్రామర్ కోర్సును బోధిస్తున్నామని అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పుస్తకాలను అందిస్తామని కూడా ఆయన పేర్కొన్నారు. ఆంగ్ల భాషలో పట్టు సాధించడం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యలో, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలలో మెరుగైన స్థానాన్ని పొందగలరు. మోడల్ స్కూళ్లలో అర్హత కలిగిన, అంకితభావం గల ఉపాధ్యాయులు ఉంటారు. తరగతి గదులు ఆధునిక సౌకర్యాలతో కూడి ఉంటాయి. ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన ఆటస్థలాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇవి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశం. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మోడల్ స్కూళ్లు ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచడం ద్వారా.. ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు అధిక ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన చెందుతుంటారు. మోడల్ స్కూళ్లు వారికి నాణ్యమైన, సరసమైన విద్యను అందించే ప్రత్యామ్నాయాన్ని అందిస్తున్నాయి. పాఠశాల విద్యతో పాటు, మోడల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కూడా జరుగుతున్నాయి. ఇది విద్యార్థులు తమ పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యను కొనసాగించడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది. ఈ పాఠశాలల్లో అందించే సమగ్ర విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు విద్యార్థులను భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు, ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశానికి సన్నద్ధం చేస్తాయి. తెలంగాణలో విద్యాభివృద్ధికి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడానికి మోడల్ స్కూళ్లు ఒక ముఖ్యమైన సాధనంగా నిలుస్తున్నాయి.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్..రూ.14 వేల కోట్లతో పనులు..!



**హైదరాబాద్ ఆకాంక్ష** హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను విస్తరించాలని (జీహెచ్ఐఎల్) యోచిస్తోంది. ప్రయాణికులు.. విమానాల రాకపోకలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రూ.14,000 కోట్లతో విస్తరణ పనులు చేపట్టాలని భావిస్తుండగా.. దీనిలో కొత్త టెర్మినల్, రన్‌వే నిర్మిస్తారు. వచ్చే ఏడాది ప్రారంభమై.. 2029 కల్లా పనులు పూర్తి అవుతాయి. 2008లో ప్రారంభమైన ఈ విమానాశ్రయం భారతదేశంలో అత్యంత రద్దీగా ఉన్న వాటిలో ఒకటిగా నిలిచింది. ఇది హైదరాబాద్ ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు దోహదపడుతుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమాన సేవలకు కేంద్రంగా ఉన్న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (GHIAL) భారీ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రయాణికుల రద్దీ, విమాన రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (GHIAL) ఈ విమానాశ్రయాన్ని సుమారు రూ.14,000 కోట్లతో విస్తరించాలని యోచిస్తోంది. రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ కనెక్టివిటీకి ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్ట్‌ను చేపడుతున్నారు. ఈ విస్తరణ.. నగరం ఆర్థిక వృద్ధికి, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడనుంది.

### పెరుగుతున్న డిమాండ్..

2008లో ప్రారంభమైన శంషాబాద్ విమానాశ్రయం.. అతి తక్కువ కాలంలోనే భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ఒకటిగా మారింది. దీని ప్రస్తుత సామర్థ్యం పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడం లేదు. హైదరాబాద్, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ కేంద్రంగా మారడంతో.. అంతర్జాతీయ, దేశీయ ప్రయాణాల డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని సిద్ధం చేయడానికి విస్తరణ అవసరమని GHIAL గుర్తించింది. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక కొత్త టెర్మినల్, విమానాల రాకపోకలను సులభతరం చేయడానికి ఒక అదనపు రన్‌వేను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన మౌలిక సదుపాయాలు విమానాశ్రయం కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వచ్చే ఏడాది (2026) ప్రారంభంలోనే విస్తరణ పనులను మొదలుపెట్టి.. 2029 నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కాలపరిమితిలో.. పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి GHIAL కృషి చేయనుంది. రూ.14,000 కోట్ల భారీ పెట్టుబడి కేవలం మౌలిక సదుపాయాల పెంపుదలకు మాత్రమే పరిమితం కాదు.. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై బహుముఖ సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. విమానాశ్రయం విస్తరణ పనుల ద్వారా ప్రత్యక్షంగా.. పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, ఇతర అనుబంధ పరిశ్రమలకు ఇది ఊతమిస్తుంది. అంతేకాకుండా.. మెరుగైన వాయు కనెక్టివిటీ పర్యాటక రంగానికి, వాణిజ్య కార్యకలాపాలకు, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుంది. ఈ విస్తరణ ప్రాజెక్టులో సుస్థిరత అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, స్మార్ట్ ఎయిర్‌పోర్ట్ ఫీచర్లను ఉపయోగించి భవిష్యత్ అవసరాలకు ధీటుగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలని %+వీ=% భావిస్తోంది. రానున్న పదేళ్లలో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మారాలనే లక్ష్యంతో ఈ విమానాశ్రయం విస్తరణ ఒక కీలకమైన సాధనంగా నిలుస్తుంది. ఇది హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో మరింత ప్రముఖంగా నిలుపుతుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నేనే..అజారుద్దీన్ సంచలన ప్రకటన

**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడితో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ వేడి రాజుకుంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని అజారుద్దీన్ ప్రకటించారు. 2023 ఎన్నికల్లో ఓటమి, 2024లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఆధిక్యం గురించి ఆయన గుర్తు చేశారు. పార్టీ బలంగా ఉందని, తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది, ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చ నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గురించి జోరుగా ప్రచారం సాగుతుంది. త్వరలోనే వీటిని నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీ అవుతోంది. ఇక వీటితో పాటు తెలంగాణలో మరో ఉప ఎన్నిక కూడా నిర్వహించాల్సి ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించడంతో ఆ స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే. ఆరు నెలల్లోపు దీనికి ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పట్లో జూబ్లీహిల్స్ ఎన్నిక ఉండదని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ అధికార పార్టీ సహా.. ఇతర పార్టీ నేతలు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టారు. ఆయా పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసేది తామే అని ఎవరికి వారు ప్రకటించుకుంటున్నారు. ఇలా ఉండగా.. తాజాగా ఈ జాబితాలోకి అజారుద్దీన్ కూడా చేరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయబోయేది తానే అని ఆయన స్వయంగా ప్రకటించుకున్నారు. ఈక్రమంలో గురువారం నాడు అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేది తానే అని స్పష్టం చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో .. తనకు చివరి క్షణంలో టికెట్ కేటాయించారని గుర్తు చేసుకున్నారు. అయినా సరే.. తాను తీవ్రంగా కృషి చేసి.. చాలా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని తెలిపారు. అలానే 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చింది జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే అని తెలిపారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు తాను తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని.. రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ చనిపోవడంతో.. ఆ స్థానం ఖాళీ అయినట్టు అసెంబ్లీ కార్యదర్శి గెజిట్ ద్వారా నోటిఫై చేశారని.. దీని గురించి తమకు సమాచారం ఉందని.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి తమకు పంపించిన గెజిట్‌ని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపిచామని ఆయన తెలిపారు. ఉపఎన్నిక ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అంతేకాక దేశంలోఎక్కడైనా ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఆరు నెలల సమయం ఉంటుందన్నారు. 2025 చివరి నవంబర్ వరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తుంది.

## తాను రాజకీయ నేతనంటూ బడా మోసం



**ఆకాంక్ష :** పలుకుబడిని ఉపయోగించి ఏమైనా చేయొచ్చని అనుకుంటారు కొందరు.. ఏం చేసినా చెల్లుతుందని భావిస్తారు మరికొందరు.. బడా బడా నేతల పేరు చెప్పి, బెదిరించి డబ్బులు వసూలు చేసే కేటుగాళ్లు కూడా ఎంతో మంది ఉంటారు. తాజాగా ఇలాంటి ఓ వ్యవహారమే హైదరాబాద్‌లో వెలుగు చూసింది. పేరున్న ఓ రాజకీయ నాయకుడి పేరు చెప్పి ఓ బిల్డర్ నుంచి డబ్బులు కాజేసేందుకు ప్రయత్నించిన ఓ కేటుగాడు అడ్డంగా పోలీసులకు బుక్కయ్యాడు. అతన్ని అరెస్ట్ చేసిన పోలీసులు పీఎస్‌కు తరలించారు. పేరున్న రాజకీయ నాయకుడి పేరు చెప్పి ఓ బిల్డర్ నుంచి డబ్బులు కాజేసేందుకు ప్రయత్నించిన ఓ కేటుగాన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెలితే.. హైదరాబాద్ నగరం షాద్ నగర పరిధిలోని యాకుత్‌పురాలో నివాసం ఉంటున్నట్లు సయ్యద్ అలీమ్(36) షాద్‌నగర్‌లో పుట్టి పెరిగాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి యాకుత్‌పురాలో నివాసం ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపవారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఈ వ్యాపారంలో కొన్ని బాగా డబ్బులు చూసిన అలీమ్ విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. దీంతో తనకు అంతంత మాత్రంగా వచ్చే సంపాదన ఏ మాత్రం సరిపోకపోవడంతో ఎలాగైనా అక్రమంగా డబ్బు సంపాదించడానికి పథకం పన్నాడు. అనుకున్నది సాధించి డబ్బులు సంపాదించాలనే ఆలోచనలో ఉన్న అలీమ్‌కు స్థానికంగా యాకుత్‌పురా ప్రాంతంలో ఓ వ్యక్తి కొత్తగా భవనం నిర్మిస్తున్నట్లు తెలుసుకున్నాడు. దీంతో అలీమ్ తనకు తాను స్థానిక రాజకీయ నాయకుడినని, రాష్ట్రంలో బాగా పెద్ద పేరున్న ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులందరూ తనకు తెలుసునని చెప్పుకుంటూ బిల్డర్‌ను సంప్రదించాడు. ఈ క్రమంలోనే ఇక్కడ బిల్డింగ్ నిర్మించేందుకు రెండు లక్షల రూపాయల డబ్బు ఇవ్వాలని బిల్డర్‌ను డిమాండ్ చేశాడు. తను అడిగిన మొత్తాన్ని చెల్లించకపోతే తనకు ఉన్న పలుకుబడితో కొత్తగా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేస్తానని హెచ్చరించాడు. దీంతో కంగారుపడిపోయిన బాధితుడు ఏం చేయాలో పాలుపోక స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు నిందితుడిపై నిఘా పెట్టారు. అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అందె శ్రీనివాస్ రావు, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో సౌత్ జోన్ బృందం గాలింపు చేపట్టి నిందితుడు సయ్యద్ అలీమ్‌ను అదుపులోకి తీసున్నారు. రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుని గతంలో సైతం పలువురి దగ్గర నుంచి సయ్యద్ డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు తదుపరి దర్యాప్తు కోసం రెయిన్ బజార్ %ూూ ూనూ%కి అప్పగించారు. దీంతో సయ్యద్‌పై 99/2025, U/s 318,308(3),352(1) r/w 62 BNS సెక్షన్ల కింద రెయిన్ బజార్ పోలీసులు %జ=%లో కేసు నమోదు చేశారు.

## గోమాతకు సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు




**ఆకాంక్ష :** రైతు ప్రేమకు ఎల్లలుండవు.. అది అయినవారి మీదైనా, పశువుల మీదైనా. ఎంతగా ప్రేమిస్తారో, దూరమైతే అంతగా విలవిల్లాడిపోతారు. తాజాగా ఇలాంటి ఘటనే నిర్మల్ జిల్లాలో వెలుగు చూసింది. తమ గ్రామంలోని శ్రీ హనుమాన్ మందిరానికి చెందిన ఓ గోవు మరణించడంతో.. ఊరు ఊరంతా కలిసి సాంప్రదాయ ప్రకారం ఆ గోవుకు అంత్యక్రియలు జరిపించారు. ౖరతు ప్రేమకు ఎల్లలుండవు.. అది అయినవారి మీదైనా, పశువుల మీదైనా. ఎంతగా ప్రేమిస్తారో, దూరమైతే అంతగా విలవిల్లాడిపోతారు. ఊరుకి కాపలాగా ఉన్న దేవతలాంటి గోమాత మృతి చెందింతే ఇక తట్టుకోగలరా. ఆ వేదనను ఆపుకోవడం కాస్త కష్టమే. అలాంటి ఘటనే నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. తమను ఇన్నాళ్లు కంటికి రెప్పలా కాపాడిన ఆవు కళ్లముందే మృతి చెందడంతో ఆ ఊరు ఊరంతా శోక సంద్రంలో మునిగి పోయింది. కుటుంబ సభ్యున్ని కోల్పోయాం అన్న తీరున సాంప్రదాయ ప్రకారం ఆ గోమాతలు అంత్యక్రియలు నిర్వహించి. ఆ గోవు పై ఉన్న మమకారాన్ని చాటుకుంది ఆ గ్రామం. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం హథ్‌గాం గ్రామంలోని శ్రీ హనుమాన్ మందిరానికి చెందిన ఆవు (గోమాత) అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆ ఊరు ఊరంతా దుఃఖ సాగరంలో మునిగిపోయింది. మహిళలు, వృద్ధులు, యువత అంతా కలిసి హిందూ సంప్రదాయ పద్ధతిలో ఆ గోమాతకు అంత్యక్రియలు చేశారు. డప్పు వాయిద్యాలతో ఊరేగించి గ్రామ శివారులో హారతి ఇచ్చి అంత్యక్రియలు నిర్వహించింది ఆ గ్రామం. హిందూ సంస్కృతిలో గోవు ఎంత పవిత్రమైందో చాటింది హథ్ గాం గ్రామం. గోవును పూజిస్తే సకల సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్నది తమ నమ్మకమని చెప్పుకొచ్చింది ఆ గ్రామ రైతాంగం.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టీ షర్ట్ ల పంపిణీ.



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి.:** అంతర్జాతీయ యోగాదినోత్సవంను పురస్కరించుకొని శనివారం మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి భారతీయ పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు, పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం ఉషారుగా, అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ నేడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్, గుండె గణేష్ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, కృష్ణ, పాపయ్య, అరవింద్ రాము ,రాజేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల మండలం 20 జూన్ 2025 :** ఈరోజు శుక్రవారం ఉదయం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటరులో మరణించారు. మృతదేహం ఈరోజు ఉదయం స్వంత గ్రామానికి రాగా విషయం తెలుసుకున్న గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు వెలిశాల గ్రామానికి వచ్చి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజర్ల రవి ఏఉదయ్, గణేష్ సోదరుడు అయినటువంటి మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఏఐతు తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని ఆయనను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



**ఆకాంక్ష:** హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాలతో, కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఈరోజు చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో నిరుపేద చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ను అందించి వారి ఇళ్ళకు ముగ్గులు పోసి ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా చేనేత కార్మికులు కళ్ళలో ఆనందంతో కాంగ్రెస్ పార్టీకి ప్రణవ్ బాబు గారికి రుణపడి ఉంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, విష్ణు దాసు వంశీధర్ రావు, కంభంపాటి ప్రసాద్, ఆన్ కార్ అశోక్, మార్కెట్ డైరెక్టర్ కిన్నెర కృష్ణమూర్తి ,మసన చంద్రశేఖర్ ,వైనాల సాంబయ్య చేనేత కార్మికులు పాల్గొన్నారు

## కమిషనర్ గారి పేరు మీద ఇన్వార్డ్ సెక్షన్ లో వినతి పత్రం



**ఆకాంక్ష :** పరకాల మున్సిపాలిటి కార్యాలయంలో ఒకటో వార్డులో నెలకొన్న పలు సమస్యలపై కమిషనర్ గారి పేరు మీద ఇన్వార్డ్ సెక్షన్ లో వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి చెత్త క్రమం తప్పకుండా సేకరించాలని , వీధులలోని చెత్తను ట్రాక్టర్ల ద్వారా క్రమం తప్పకుండా సేకరించాలని, మురికి కాలువలు ఎప్పటికప్పుడు తీపించాలని, తీసిన చెత్తను వెంటనే ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోవాలని, రోడ్లన్నీ వీధులన్నీ శుభ్రంగా ఉడిపించాలని, రిపేరులో ఉన్న బోరింగులు తక్షణమే రిపేర్ చేపించాలని, ప్రభుత్వ సిల్క్ ఫారం నుండి పైడిపల్లి తాటి వనం వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రయాణికులకు వ్యవసాయ పనులకు వెళ్లే వారికి ఇబ్బందిగా మారాయని డోజర్ ద్వారా ప్రజల సౌకర్యార్థము రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేపించాలని, వార్డులో ఎలర్జీతో ఉన్న కుక్కల ద్వారా ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వెంటనే కుక్కల ఏరివేత కార్యక్రమం చేపట్టాలని, నల్లాల ద్వారా ఇంటింటికి సక్రమంగా నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, మురికి కాలువల వెంట బ్లీచింగ్ చల్లించాలని, శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా సక్రమంగా జరిగేలా చూడాలని కోరినారు.

## మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహమ్మద్ అన్వర్ కుమారుని వివాహం



**ఆకాంక్ష:** తేదీ 20-6-2025 రోజున జనగామ పట్టణ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహమ్మద్ అన్వర్ కుమారుని వివాహానికి ఆలేరు ఫంక్షన్ హాల్ వచ్చి పెళ్ళికొడుకుని ఆ ఆశీర్వదించిన పెద్దలు గౌరవనీయులు మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారితో.. మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ గారు చింతకింది మల్లేష్ రఘు టాగూర్ ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు...



ముకుంద జూలర్స్ వారి ఎగ్జిక్యూటివ్ టీం స్టోర్ విజిట్ కు ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి గారు హాజరు కారున్నారు..

# హైదరాబాద్ జూలో పులి పిల్లకు 'మెగా ప్రిన్సెస్' పేరు



**హైదరాబాద్ ఆకాంక్ష :** హైదరాబాద్ జూ అధికారులు మెగా అభిమానులకు ఒక సర్‌ప్రైజ్ ఇచ్చారు! జూలో ఉన్న ఒక పులి పిల్లకు క్లీంకార అని పేరు పెట్టారు. ఉపాసన దీని గురించి ట్వీట్ చేస్తూ, ఆ పులి పిల్ల సంవత్సరం క్రితం చిన్నగా ఉండేదని, ఇప్పుడు చాలా సరదాగా ఆడుకుంటోందని చెప్పారు. తమ కూతురి పేరును పులి పిల్లకు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం మెగా అభిమానులను ఆనందంలో ముంచెత్తింది. హైదరాబాద్ జూ నిర్వాహకులు మెగా అభిమానులను ఖుషీ చేసే నిర్ణయం తీసుకున్నారు. జూలోని ఓ పులి పిల్లకు క్లీంకార అని పేరు పెట్టారు. దీని గురించి ఉపాసన ట్వీట్ చేశారు. ఒక సంవత్సరం క్రితం మేం చూసినప్పుడు అది చిన్న పిల్ల. ఏడాది తర్వాత ఆ పులి పిల్ల ఇప్పుడు సరదాగా గడుపుతుంది. దాని పేరు క్లీంకార. మా బిడ్డ పేరే దానికి పెట్టారు. ఇంత అద్భుతమైన నిర్ణయం తీసుకున్న హైదరాబాద్ జూ నిర్వాహకులకు నా ధన్యవాదాలు. వన్యప్రాణులు అడవిలోనే ఉండాలని మేం నమ్ముతాం. కానీ వాటిని జాగ్రత్తగా, గౌరవంగా చూసే వారికి మేం మద్దతిస్తాం అంటూ ట్వీట్ చేశారు. ఇక పులిపిల్లకు మెగా ప్రిన్సెస్ పేరు పెట్టడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బర్త్ డే గిఫ్ట్ అదిరిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక క్లీంకారకు సంబంధించి ఎంత చిన్న అప్డేట్ వచ్చినా అభిమానులు దాన్ని నిమిషాల్లోనే వైరల్ చేస్తుంటారు. ఇక తాజాగా పులి పిల్లకు మెగా ప్రిన్సెస్ పేరు పెట్టడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మెగా ప్రిన్సెస్‌కు క్లీంకార అని పేరు పెట్టినప్పుడు.. ఈ నేమ్ చాలా రోజుల పాటు ట్రెండింగ్‌లో నిలిచింది. ఈపేరుకు ఎంతో అర్థం ఉంది. దీన్ని లలితా సహస్రనామం నుంచి తీసుకున్నారు. ఇప్పుడు పులి పిల్లకు కూడా ఇదే పేరు పెట్టడం.. అది కూడా క్లీంకార పుట్టినరోజు నాడే పెట్టడంతో మెగా అభిమానులు ఫుల్లు ఖుషీ అవుతున్నారు. క్లీంకార పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు కూడా తన ఫేస్ రివీల్ చేయలేదు మెగా ఫ్యామిలీ మెంబర్స్. సెలబ్రిటీలకు ఉండే ఇబ్బందులను స్వయంగా అనుభవించిన రామ్ చరణ్ దంపతులు తమ కుమార్తెకు అలాంటి పరిస్థితి రాకూడదని కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకే ఇప్పటి వరకు కూడా తమ కుమార్తె ఫేస్ ఇంకా రివీల్ చేయలేదు. వీరు బయటకు ఎక్కడకైనా వెళ్తే.. తమ కుమార్తె ఫేస్ రివీల్ కాకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. అయితే వీరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కెమరాలు మాత్రం ఊరుకోవు.. క్లిక్‌మనిపిస్తూనే ఉంటాయి. ఇక క్లీంకార ఎప్పుడైతే తనను నాన్నా అని పిలుస్తుందో.. అప్పుడే తన ఫేస్ చూపిస్తాను అని రామ్ చరణ్ చెప్పిన సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే మెగా ప్రిన్సెస్ ఫేస్ రివీల్ కావొచ్చు అంటున్నారు ఫ్యాన్స్. ఇక సినిమాల విషయానికి వస్తేప్రస్తుతం రామ్ చరణ్ పెద్ది సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్



**హైదరాబాద్ ఆకాంక్ష :** హైదరాబాద్‌లో నూతన ట్రాఫిక్ నియంత్రణ విధానాలు వస్తాయి. కమిషనర్ సీవీ ఆనంద్ నగరంలో వాహనాల వేగం పెరిగిందని, రహదారులు అలాగే ఉన్నాయని చెప్పారు. గూగుల్‌తో కలిసి పని చేస్తామని, ఐటీఎంఎస్ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. డ్రోన్లు, హై-రైజ్ కెమెరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తామన్నారు. 85 శాతం సిగ్నల్స్ ఆటో మోడ్‌లో నడుస్తాయని.. 90 శాతానికి పెంచే లక్ష్యం ఉందన్నారు. 'ఆపరేషన్ రోప్' కొనసాగుతుందన్నారు. ట్రాఫిక్ మార్షల్ పథకం ద్వారా సీఎస్ఆర్ భాగస్వామ్యాన్ని పెంచుతామని సీపీ వివరించారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో సురక్షితమైన, సులభమైన ప్రయాణానికి వీలుగా నూతన ట్రాఫిక్ నియంత్రణ విధానాలు అమలులోకి రానున్నాయి. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు ఈ వివరాలు వెల్లడించారు. నగర రహదారులపై వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, సగటు వేగం గంటకు 24 నుంచి 26 కిలోమీటర్లకు చేరిందని ఆయన పేర్కొన్నారు. సుమారు 90 లక్షలకు పైగా వాహనాలు రోజూ తిరుగుతున్నప్పటికీ.. రహదారుల విస్తీర్ణం మాత్రం పరిమితంగానే ఉందని.. ఈ పరిస్థితుల్లో పటిష్టమైన ట్రాఫిక్ నిర్వహణ అత్యవసరమని ఆయన వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు అధునాతన సాంకేతికతను వినియోగించుకోవడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో.. గూగుల్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించారు. గూగుల్ మ్యాప్స్ డేటా అనలిటిక్స్ వ్యవస్థలను ఉపయోగించుకొని.. ఇప్పటికే రూ.100 కోట్ల వ్యయంతో ఎల్ అండ్ టి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తామని సీపీ తెలిపారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్లను ఉపయోగించి పర్యవేక్షణ, నియంత్రణ చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, వ్యూహాత్మక ప్రాంతాల్లో ఎత్తైన భవనాలపై హై-రైజ్ కెమెరాలు (బర్డ్స్ ఐ వ్యూ) 25 చోట్ల ఏర్పాటు చేశామని.. భవిష్యత్తులో వీటి సంఖ్యను పెంచుతామని వివరించారు. ఈ వినూత్న ఆలోచన నగర ట్రాఫిక్ పై సమగ్ర పర్యవేక్షణకు దోహదపడుతుంది. ప్రస్తుతం నగరంలోని 85 శాతం ట్రాఫిక్ సిగ్నల్స్ ఆటో మోడ్‌లో పనిచేస్తున్నాయని.. దీనిని 90 శాతానికి పెంచే లక్ష్యంతో ఉన్నామని సీపీ ఆనంద్ పేర్కొన్నారు. ఇది ప్రయాణ సమయాన్ని తగ్గించి, వాహనాల సగటు వేగాన్ని మరింత పెంచుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తన పర్యటనల కోసం ట్రాఫిక్‌ను ఎక్కువసేపు నిలిపివేయవద్దని.. ఎదుటి మార్గంలో వాహనాలను వదిలిపెట్టాలని సూచించారని.. ఇది పౌరుల సౌకర్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన అన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై నమోదు చేసే కేసుల సంఖ్యపై కాకుండా.. ఉల్లంఘనల నాణ్యతపై, వాహనదారులలో క్రమశిక్షణ మార్పు తీసుకురావడంపై దృష్టి పెడతామన్నారు. నగరంలో ఆక్రమణలు, నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు చేపట్టిన 'ఆపరేషన్ రోప్'ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్తామని సీపీ ప్రకటించారు. ఫుట్‌పాత్‌లు, తోపుడు బండ్ల ఆక్రమణలను తొలగించడం వల్ల రహదారులపై వేగం పెరిగిందని.. ఇది సానుకూల పరిణామమని ఆయన అన్నారు. అయితే.. సిబ్బంది కొరతను అధిగమించడానికి, ట్రాఫిక్ నిర్వహణలో పౌర భాగస్వామ్యాన్ని పెంచడానికి ఒక వినూత్న పథకాన్ని అమలు చేయనున్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) లో భాగంగా 'ట్రాఫిక్ మార్షల్' పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. పెద్ద వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు తమ పరిసరాల్లోని ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను తీసుకోవాలని, ఇందుకోసం తమ సొంత సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. ఈ సిబ్బందికి పోలీసులు ప్రత్యేక శిక్షణ ఇస్తారని, తద్వారా వారు సమర్థవంతంగా ట్రాఫిక్ ను నియంత్రించగలరని తెలిపారు. రాత్రిపూట ట్రావెల్స్ బస్సుల వల్ల జరుగుతున్న ఇబ్బందులపై కూడా చర్చించి పరిష్కారం కనుగొంటామని సీపీ హామీ ఇచ్చారు. ఈ సమగ్ర ప్రణాళికలు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

# జనం కోసం జర్నలిజం దినపత్రిక కుత్బుల్లాపూర్ రిపోర్టింగ్ సోహెల్ అహ్మద్

- **ప్రపంచ శ్రేణి వాతావరణంలో విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది.**
- **ఈ ప్రాంతంలోని కస్టమర్లకు మెగా-లాంచ్ ఆఫర్‌లను జ్యువెలరీ బ్రాండ్ ప్రకటించింది.**



**కొంపల్లి, 20 జూన్ 2025:** భారతదేశంలోని అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ ఈరోజు కొంపల్లి సమీపంలోని సుచిత్ర సర్కిల్ వద్ద నున్న సురభి రామ కాంప్లెక్స్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మరియు నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క వివిధ కలెక్షన్ల నుండి విస్తృత శ్రేణి డిజైన్‌లను ఈ షోరూమ్ ప్రదర్శిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆభరణాల ప్రేమికులను అశేషంగా ఆకర్షించింది. అభిమానులు నటీనటులను చూడటానికి పెద్ద సంఖ్యలో విచ్చేసారు. ఈ కార్యక్రమం పట్ల వారు చూపిన ఆసక్తి, నిరీక్షణను ఇది ప్రతిబింబించింది. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ తో నాకున్న దీర్ఘకాల అనుబంధం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. 'నమ్మకమే జీవితం ' అనే కంపెనీ సిద్ధాంతం పట్ల వారి నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది. సేవా నైపుణ్యం మరియు కస్టమర్ కేంద్రీకృతత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావం కళ్యాణ్ జ్యువెలర్స్‌ను దాని సహచర సంస్థల నడుమ భిన్నంగా నిలిపింది. ఈ రోజు మీ అందరినీ కలిసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నాను , బ్రాండ్ తమ తదుపరి ఉత్తేజకరమైన వృద్ధి దశను ప్రారంభిస్తోన్న వేళ మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాను" అని అన్నారు. హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి నటి శ్రీలీల మాట్లాడుతూ, "ఈ కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. విశ్వసనీయత, నిజాయితీ మరియు కస్టమర్ల పట్ల అంకితభావానికి పేరుగాంచిన బ్రాండ్ కు సంబంధించి ఇంతటి చిరస్మరణీయమైన సందర్భం కోసం ఇక్కడకు రావడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. కళ్యాణ్ జ్యువెలర్స్ తమ అద్భుతమైన ఆభరణాల కలెక్షన్ తో స్థానిక ఆభరణాల ప్రియుల హృదయాలను గెలుచుకుంటుందనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని అన్నారు. కొత్త షోరూమ్ ప్రారంభం గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నాము. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర వ్యవస్థను నిర్మించడంలో గణనీయమైన పురోగతి సాధించాము. గత కొద్ది సంవత్సరాలుగా, మేము ఈ ప్రాంతంలో మా కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించాము. కొంపల్లిలోని ఈ కొత్త షోరూమ్ మా మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో మా విలువైన కస్టమర్లకు ఎక్కువ సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.

# దివ్యాంగులకు తీపి కబురు..
# ఇక వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ..



**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల జారీని సెర్ప్ వేగవంతం చేసింది. వైకల్య పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులకు రూ. 10 లక్షల బడ్జెట్ ఇచ్చింది. ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని ఆదేశించింది. ఆడియాలజిస్టులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత తీర్చాలని వైద్య విద్య విభాగానికి లేఖ రాసింది. అంతే కాకుండా.. దివ్యాంగులకు సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువును జూన్ 27 వరకు పొడిగించారు. https://tgob-mms.cgg.gov.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. సెర్ప్ సీఈఓ దివ్యాదేవరాజన్ ప్రక్రియ పర్యవేక్షణపై హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి, వారి సాధికారతకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. ఆ దిశగా.. పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) దివ్యాంగులకు వైకల్య ధ్రువీకరణ పత్రాలను(సదరం) సత్వరమే అందజేసేందుకు ప్రత్యేక చర్యలకు చేపట్టింది. ఈ పత్రాలు అనేక ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలను పొందడానికి కీలక ఆధారాలు కావడంతో.. వాటి జారీలో జాప్యాన్ని నివారించేందుకు సెర్ప్ వినూత్న ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఈ ప్రయత్నం దివ్యాంగులకు ప్రభుత్వ సహాయాన్ని మరింత వేగంగా చేరువ చేస్తోంది. దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా సెర్ప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ప్రక్రియలో అత్యంత ముఖ్యమైన దశ అయిన వైకల్య పరీక్షలను నిర్వహించే ఆసుపత్రులకు రూ. 10 లక్షల చొప్పున బడ్జెట్‌ను కేటాయించింది. అవసరమైతే అదనపు నిధులు సైతం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇది ఆసుపత్రుల్లో పరీక్షల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుంది. అంతేకాకుండా.. ప్రతి ఆసుపత్రిలో కచ్చితంగా ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈఓ) ఉండాలని ఆదేశించింది. పనిభారం ఎక్కువగా ఉన్నచోట ఇద్దరు డీఈఓలను వినియోగించుకునే వెసులుబాటును కూడా కల్పించింది. గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది.. డీఈఓల నియామకంతో ఈ జాప్యం తగ్గుతుంది. ఈ ప్రక్రియలో ఎదురవుతున్న మరో ప్రధాన సమస్య ఆడియాలజిస్టులు, క్లినికల్ సైకాలజిస్టుల కొరత. దీనిని పరిష్కరించాలని కోరుతూ సెర్ప్, వైద్య విద్య విభాగం డైరెక్టర్‌కు ప్రత్యేకంగా లేఖ రాసింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణుల కొరతను తీర్చడంతో పాటు.. అవసరమైతే ప్రైవేటు వైద్య నిపుణులను సైతం ఈ సేవలకు వినియోగించాలని సూచించింది. సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ... ధ్రువీకరణ పత్రాల జారీని సులభతరం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రోజువారీ పర్యవేక్షణతో పాటు ప్రతి వారం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లతోనూ సమీక్షిస్తామని తెలిపారు. ఈ పత్రాలు వారికి విద్య, ఉద్యోగాలు, రవాణా, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు, రాయితీలు పొందడానికి అవసరం అవుతాయి.

### ఆన్‌లైన్ దరఖాస్తు పొడిగింపు..

ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు, దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలను అందించడంలోనూ తెలంగాణ ప్రభుత్వం చురుకైన పాత్ర పోషిస్తోంది. వీల్‌చైర్లు, కృత్రిమ అవయవాలు, వినికిడి పరికరాలు, ఇతర అవసరమైన పరికరాలను అందించేందుకు వికలాంగులు, వయోవృద్ధులు శాఖ, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ సహాయ ఉపకరణాల కోసం కోరిన దరఖాస్తుల గడువును జూన్ 27వ తేదీ వరకు పొడిగిస్తూ వరంగల్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

బతికుండగానే శ్మశానవాటికకు. అర్హత కలిగిన దివ్యాంగులు https://tgobmms.cgg.gov.in అనే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఈ నెల 27వ తేదీలోపు దరఖాస్తులను సమర్పించవచ్చు. ఇది దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, భౌతికంగా కార్యాలయాలకు వెళ్ళలేని వారికి ఎంతో సౌకర్యాన్ని అందిస్తుంది. ఇతర వివరాల కోసం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని (జనగామ) కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని, లేదా దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 155326కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ సమగ్ర చర్యలు తెలంగాణలో దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి, మరియు వారిని సమాజంలో భాగస్వాములను చేయడానికి దోహదపడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ట్రైన్‌లో బ్యాగ్ దొంగతనం..తుప్పల్లో దొరికింది



**ఆకాంక్ష :** రైలు ప్రయాణం ఒక చక్కని అనుభూతి.. ప్రతి ఒక్కరూ రైలు ప్రయాణాన్ని ఇష్టపడతారు.. ఇలా రైలు ప్రయాణం ద్వారా.. సుదూర ప్రాంతాలను సైతం ఉత్సాహంగా, ఉల్లాసంగా చేరుకుంటారు. రైలు తమని భద్రంగా గమ్యానికి చేరుస్తుందని ఓ నమ్మకం.. అందుకే.. మహిళలు, పిల్లలతో కుటుంబమంతా రైలు ప్రయాణం చేస్తారు. రైలు ప్రయాణం ఒక చక్కని అనుభూతి.. ప్రతి ఒక్కరూ రైలు ప్రయాణాన్ని ఇష్టపడతారు.. ఇలా రైలు ప్రయాణం ద్వారా.. సుదూర ప్రాంతాలను సైతం ఉత్సాహంగా, ఉల్లాసంగా చేరుకుంటారు. రైలు తమని భద్రంగా గమ్యానికి చేరుస్తుందని ఓ నమ్మకం.. అందుకే.. మహిళలు, పిల్లలతో కుటుంబమంతా రైలు ప్రయాణం చేస్తారు.. ఇలాంటి తరుణంలో రైలులో ప్రయాణికులను టార్గెట్ చేసి దొంగలు రెచ్చిపోతుంటారు.. ఇలాంటి చోరీ ఘటనలు చాలానే ఉన్నాయి.. ప్రయాణికుల బ్యాగ్‌లు, బంగారం చోరీ చేసి అక్కడి నుండి మెల్లగా జారుకుంటారు.. మరికొందరైతే.. బ్యాగ్ లను ట్రైన్ బయటకు విసిరి వేసి.. తరువాత స్టేషన్‌లో దిగి బ్యాగ్ ను తీసుకుని వెళ్ళిపోతుంటారు.. అయితే.. తాజాగా రైలులో దొంగిలించి బయటకు విసిరేసిన బ్యాగును పోలీసులు బాధితురాలుకు అప్పగించిన ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం.. హైదరాబాద్ గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాథోడ్ సురేష్ సతీమణి సంధ్య బుధవారం ఉదయం విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో విజయనగరం వెళు తున్నారు. ఈ క్రమంలో రైలు బోగిలో ఎక్కిన అగంతకుడు ఆమె బ్యాగును మెల్లగా తస్కరించాడు. ఆ తర్వాత.. బ్యాగును రైలు నుంచి బయటకు విసిరేసాడు. బ్యాగులో విలువైన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్, పలు వస్తువులు ఉన్నాయి. బ్యాగ్ కనిపించకపోవడంతో విషయాన్ని బాధితురాలు భర్త సురేష్‌కు మరో ఫోన్ ద్వారా అందించింది. దీంతో ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. బ్యాగులో ఉన్న ఫోన్ సిగ్నల్ ద్వారా ఆకివీడు చెరుకువాడల మధ్య బ్యాగు ఉన్నట్లు గుర్తించారు. సమాచారాన్ని ఆకివీడు ఎస్సై హనుమంతు నాగరాజుకు అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ సిబ్బందిని అప్రమత్తం చేశారు ఆకివీడు ఎస్సై నాగరాజు.. ఆకివీడు నుండి చెరుకువాడ వరకు ట్రాక్ వెంబడి వెతుకులాట ప్రారంభించారు. కానిస్టేబుల్ శివ, విజయ్ చెరుకువాడ దగ్గర బ్యాగును గుర్తించారు. బ్యాగులో బంగారు నగలు, విలువైన వస్తువులతో పాటు సెల్‌ఫోన్ ఉన్నాయి. అనంతరం బ్యాగు బాధితురాలుకు అందజేశారు. అయితే. వెంటనే స్పందించి.. బ్యాగును గుర్తించిన ఎస్సైను సిబ్బందిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. రైలు ప్రయాణం చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

## బోనాల జాతరకు వేళాయెరా..! ఈ ఉత్సవాలు
# ఏ రోజున ఎక్కడ జరగనున్నాయంటే



**ఆకాంక్ష :** బోనాల పండుగ ఇది హైదరాబాద్ పండుగ ఆషాడమాసం అనగానే హైదరాబాద్ బోనాల గుర్తుకొస్తాయి ఈ బోనాల పండుగ నిర్వహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లను ముమ్మరం చేస్తుంది. ప్రతి ఏడాది బోనాల జాతర ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నెలరోజుల పాటు జరిగేటటువంటి ఈ బోనాలకు లక్షలాదిమంది భక్తులు ఆయా ప్రాంతాల్లో బోనాలు సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుంటారు. ఆషాడ జాతర వచ్చేస్తుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారే తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జూలై 14న రంగం భవిష్యవాణి.. జూలై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జూలై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.



## మౌలిక వసతులు కల్పించాలి.



**ఆకాంక్ష :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బలాన్ పూర్ సిపిఐ గ్రామ కమిటీ ఎన్నిక అనంతరం కొండు బానేష్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. మాట్లాడుతూ బాలాన్ పూర్ గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలి. సైడ్ డ్రైనేజీ. కూడికతీత రోడ్డు సౌకర్యం వీధి లైట్లు మురికి నీరు శుభ్రం పిచ్చి మొక్కల చదును చేయుట వృద్ధాప్య పెన్షన్. ఇందిరమ్మ ఇల్లు. పాఠశాల. అంగన్వాడి భవనం ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు నూతన కమిటీ ఎన్నిక. రాలి మల్లేష్ కార్యదర్శిగా. కౌన్సిల్ సభ్యులుగా. మడే శ్రీలత. రాలి లక్ష్మి. తుంగెడ మధు నక్క. అగ్గి కమల. మడే రామక్క. గంగమ్మ. మడే చిన్న గంగమ్మ. దూలం భీమయ్య. మడే లక్ష్మణ్. మడే శంకర్. చందు.

## ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమం



**ఆకాంక్ష :** ఈ రోజు తేదీ 20-06-2025 శుక్రవారం రోజున మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు గౌరవ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారి ఆదేశాల మెరకు ఆత్మకూర్ మండలం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమం, ఆత్మకూర్ గ్రామంలో నీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొమ్ముల స్వరూప w/o కొమురయ్య గారి నూతన ఇండ్ల నిర్మాణ పనులను పాల్గొని కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇళ్లకు నూతన నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు ప్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి మైనారిటీ అధ్యక్షుడు ఎండి ఖాజా మాజీ పద సభ్యుడు కాడబోయిన రవి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంగ రాజు నాయకులు మార్తా కేధారి రేవూరి రణదీర్ రెడ్డి వడ్డేపల్లి ప్రసాద్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య .నాయకులు పాల్గొన్నారు,

## తీన్మార్ మల్లన్న టీం ఆత్మీయ సమావేశం



**ఆకాంక్ష :** ఈరోజు టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామంలో తీన్మార్ మల్లన్న టీం ఆత్మీయ సమావేశం ఇందులో తీన్మార్ మల్లన్న మీటింగ్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టేకుమట్ల మండలం టీం సభ్యులు కలిసి భవిష్యత్ కార్యాచరణ పై విశ్లేషించుకున్న తర్వాత రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు ఎక్కువ శాతంగా జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్ లకు ఎక్కువ పోటీ చేయాలని ఎస్సీ ఎస్టీ సోదరులు నిలబడిన స్థానంలో బీసీలు మద్దతుగా నిలవాలని బీసీలు నిలబడిన స్థానాలలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు మద్దతుగా నిలిచి తద్వారా బీసీ బహుజన రాజ్యాన్ని తీసుకురావాలని తీన్మార్ మనల్ని జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ టీం సభ్యులకు చెప్పడం జరిగింది

## మావోయిస్టు అగ్రనేత
## గాజర్ల రవి అలియాస్ (గణేశ్,ఉదయ్)
## గారి అంతక్రియ కార్యక్రమం



**ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ మరియు స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కీ,,శే,,గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) గారి స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ గారు,%+ఔవీజ% కార్పొరేటర్ సోదా కిరణ్, బిసింధర్, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు

